సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

ఆదివారం | 24 | మార్చి | 2024



అన్నదాన భవనానికి రూ.లక్ష

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి క్షేత్రంలో అన్నదాన భవన నిర్మాణానికి సాగి రాజు సూర్యతేజ (ఆత్రేయపురం) శనివారం రూ.1,01,116 విరాళం సమర్పించారు.



రూ.లక్ష విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి నిత్యాన్నదానం ట్రస్టుకు కోన వీరవెంకట మునేశ్వరరావు, సత్యవతి దంపతులు (తణుకు) శనివారం రూ.1,00,116 విరాళం అందించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ ఆది (సా॥)	సెహరీ సోమ (ఉ॥)
రాజమహేంద్రవరం	6.23	4.42
కాకినాడ	6.24	4.42
అమలాపురం	6.23	4.42

న్యూస్‌రీల్

26న మిథున్‌రెడ్డి రాక



సమావేశంలో మాట్లాడుతున్న గొల్లపల్లి

మలికిపురం: వైఎస్సార్ సీపీ రాజోలు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 26వ తేదీన చాకలిపాలెం కృష్ణ బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు రాజోలు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ మండల శాఖ అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రకటించారు. ఈ సమావేశానికి ఉభయగోదావరి జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతాయరని జిల్లా మంత్రులు, ముఖ్య నాయకులు అమలాపురం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు


ముమ్మిడివరం: జిల్లాలో శనివారం నిర్వహించిన పదో తరగతి ఫిజికల్ సైన్సు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తెలుగు, ఇంగ్లిషు మీడియంలో 112 పరీక్షా కేంద్రాల్లో జరిగిన ఫిజికల్ సైన్సు పరీక్షకు 20,520 మంది విద్యార్థులకు 19,787 మంది హాజరయ్యారు. డీఈఓ ఎం.కమలకుమారి 35 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అనుబంధ కమిటీల్లో ఇద్దరికి చోటు

అమలాపురం టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం రాష్ట్ర అనుబంధ కమిటీల్లో జిల్లా నుంచి కొత్తగా ఇద్దరికి చోటు కల్పించింది. ఎస్సీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నేలపూడి స్టాలిన్‌బాబు, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా జె.రమేష్ నియమితులయ్యారు.

సీమలో వాడిన కమలం

- ఒక్కచోటా అవకాశం లేదు
- మాజీ ఎమ్మెల్యే వేమాకు అవమానం
- సొమ్ములు లేవని పక్కనబెట్టిన వైనం



'వేమా'కు చుక్కెదురు

సాక్షి, అమలాపురం: 'రేవు దాటే ముందు రేవు మల్లన్న.. రేవు దాటాక బోడి మల్లన్న' అన్న చందాన ఉంది ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తీరు. బీజేపీ, జనసేనలతో పొత్తు కుదిరే వరకు కాళ్లు అరిగేలా తిరిగిన చంద్రబాబు పొత్తు కుదిరిన తర్వాత ఆ రెండు పార్టీలను ముప్పు తిప్పలు పెడుతూ మూడు చెరువుల నీరు తాగిస్తున్నారు. బీజేపీ, జనసేన పార్టీలకు ఎంతో కొంత బలంగా ఉన్న నియోజకవర్గాల్ని కాకుండా టీడీపీకి బలం లేని చోట సీట్లు కేటాయిస్తూ చంద్రబాబు రాజకీయ డ్రామాకు తెర తీశారు. దీనిలో భాగంగానే కోనసీమ నుంచి బీజేపీకి ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ఆ పార్టీ ఉనికినే ఎగతాళి చేసినట్టు అయ్యింది.

జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. టీడీపీ పార్లమెంటు స్థానంతో పాటు మండపేట, కొత్తపేట, రామచంద్రపురం, ముమ్మిడివరం జనరల్ స్థానాలతో పాటు అమలాపురం ఎస్సీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. మిత్ర పక్షమైన జనసేన రాజోలు, పి.గన్నవరం ఎస్సీ నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్నది. దీనిలో భాగంగా పి.గన్నవరం నియోజకవర్గానికి పార్టీ అభ్యర్థిగా గిడ్డి సత్యనారాయణను శనివారం సాయంత్రం ప్రకటించింది. రాజోలు నియోజకవర్గం నుంచి తమ పార్టీ పోటీలో ఉంటోందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించి నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదు. రాజోలు నుంచి సీటు ఆశిస్తున్న దేవ వరప్రసాద్ తానే అభ్యర్థి అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మరో మిత్రపక్షమైన బీజేపీకి మాత్రం పార్లమెంటుకు గాని, అసెంబ్లీకి గాని అవకాశం ఇవ్వకపోవడం గమనార్హం. 1999, 2004 అసెంబ్లీ ఎన్నికలలో పొత్తులలో భాగంగా నగరం (పి.గన్నవరం)లో బీజేపీ పోటీ చేసింది. 1999 ఎన్నికలలో ఇక్కడ నుంచి ఆ పార్టీ తరపున సీనియర్ నాయకుడు మానేపల్లి అయ్యాజీ వేమా పోటీ చేసి విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో టీడీపీ రెబల్ అభ్యర్థిగా పులపర్తి నారాయణమూర్తి పోటీ చేయడంతో వేమా ఓటమి చవి చూడాల్సి వచ్చింది. అప్పటి నుంచి వేమా పార్టీలోనే ఉన్నారు. అమలాపురం పార్లమెంట్, పి.గన్నవరం అసెంబ్లీ నుంచి అభ్యర్థిగా పలుసార్లు బరిలో నిలిచారు.

టీడీపీ, బీజేపీ, జనసేనలో కూటమిగా ఏర్పడడంతో పి.గన్నవరం నుంచి పోటీ చేయాలని బీజేపీ ఆశించింది. వేమాను అభ్యర్థిగా నిలబెట్టాలని జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశించారు. సీటు విషయమై అగ్రనాయకత్వంపై ఒత్తిడి తెచ్చారు. బీజేపీతో పొత్తు కుదరకముందే ఇక్కడ నుంచి టీడీపీ అభ్యర్థిగా సరిపల్లి రాజేష్ కుమార్ (మహాసేన రాజేష్)ను ఎంపిక చేసింది. అయితే అతని అభ్యర్థిత్వంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో పోటీ నుంచి వెనుకడుగు వేశారు. దీనితో ఈ సీటును తమకు ఇవ్వాలని బీజేపీ పట్టుబట్టింది. గతంలో ఇక్కడ గెలిచిన అనుభవం, పార్టీకి చేసిన సేవల దృష్ట్యా వేమాకు అవకాశం వస్తోందని క్యాడర్ ఆశలు పెట్టుకుంది. అయితే ఈ సీటులో జనసేన నుంచి అభ్యర్థిని నిలపాలని చెప్పడం ద్వారా చంద్రబాబు వారి మధ్య పొరపొచ్చాలు వచ్చేలా చేశారు. చంద్రబాబు తీరుకు తోడు సీనియర్ నేత వేమా విషయంలో బీజేపీ పెద్దలలోని ఒక వర్గం సహాయ నిరాకరణ చేయడం వల్ల కూడా సీటు రాలేదని ఆయన అభిమానులు వాపోతున్నారు.

ఆర్థికంగా స్థితిమంతుడు కాదనే..

వేమాకు పి.గన్నవరంలో మంచి పలుకుబడి ఉన్నా ఆర్థికంగా స్థితిమంతుడు కాదనే ఆయనను పక్కనెబట్టినట్టు ప్రచారం జరుగుతోంది. ఇది తెలుసుకున్న వేమా వర్గం ఎన్నికలకు అవసరమైన ఆర్థిక వనరులు చూపించేందుకు సైతం సిద్ధమైంది. కాని వేమా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వర్గం విశ్రాంత ఐఆర్ఎస్ ఉద్యోగి టీఎస్ఎన్ మూర్తికి అవకాశం ఇచ్చేందుకు ప్రయత్నించింది. ఆర్థికంగా స్థితిమంతుడు కావడంతో ఆయనను ప్రోత్సహించారు. కనీసం పార్టీ సభ్యత్వం తీసుకోకున్నా మూర్తికి ఒకానొక సందర్భంలో టిక్కెట్ ఖరారైనట్టు ప్రచారం జరిగింది. చివరకు ఈ సీటు నుంచి జనసేన తమ అభ్యర్థిని నిలిపింది. ఈ పరిణామాలు బీజేపీకి మింగుడుపడని అంశంగా మారాయి. 'టీడీపీ ఇచ్చింది ఆరు పార్లమెంట్ స్థానాలు. వీటిలో ఒకటిరెండు గెలిస్తే గొప్ప. కేంద్రంలో మాకు మెజార్టీ వస్తోందని తెలిసి కూడా పార్టీ అధిష్టానం చంద్రబాబుతో ఆ రెండు సీట్ల కోసం ఎందుకు పొత్తు పెట్టుకుందో అర్థం కావడం లేదు. రెండు సార్లు వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయిన వారితో పొత్తు ఏమిటి చెప్పండి. మా నెత్తిన శని ఉండి ఇలా జరిగింది' అని బీజేపీ జిల్లా స్థాయి నేత ఒకరు 'సాక్షి' వద్ద వాపోయారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఎస్పీ సత్కారం



పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావులను సత్కరిస్తున్న ఎస్పీ శ్రీధర్, ఏఎస్పీ బాషా

అమలాపురం టౌన్: ఇటీవల కాలంలో రాజమహేంద్రవరం స్పెషల్ కోర్టు ఫర్ క్రైమ్ ఎగైనెస్ట్ వుమెన్, కాకినాడ పోక్సో కేసులలో జిల్లాకు సంబంధించి పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీ) సరైన సాక్షాధారాలతో నిందితులకు శిక్షలు విధించేలా చేశారని ఎస్పీ సుసురాపు శ్రీధర్ అన్నారు. ఆ రెండు కోర్టుల పీపీలు మారిశెట్టి వెంకటేశ్వరరావు (రాజమహేంద్రవరం), పితాని శ్రీనివాసరావు (కాకినాడ)లను శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఆహ్వానించి అభినందించి సత్కరించారు. జిల్లా నుంచి 13 కేసుల్లో రెండు కోర్టుల్లో వారు పకడ్బందీగా సాక్షులను గౌరవ కోర్టుల ముందు కచ్చితంగా సాక్ష్యాలు చెప్పేలా చేయడంతో పాటు అందుకు తగిన డ్యాక్యుమెంటరీ ఎవిడెన్స్ పొందుపరచడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. నిందితులకు సకాలంలో శిక్షలు పడడం వల్ల సమాజంలో లా అండ్ ఆర్డర్ సక్రమ రీతిలో ఉండడమే కాకుండా చెడు నడత కలిగిన వారిలో సత్ప్రవర్తన సాకారమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఎస్.ఖాదర్ బాషా, డీఎస్పీ ఎం.మహేశ్వరరావు, దిశ డీఎస్పీ వై.గోవిందరావు, స్పెషల్ బ్రాంచి సీఐ బి.రాజశేఖర్, డీసీఆర్‌బీ సీఐ ఎం.అప్పలనాయుడు, స్పెషల్ మీడియా సీఐ జి.వెంకటేశ్వరరావు, ఎస్పీ కార్యాలయ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాటన్ మహాశయా.. క్షమించు!



తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ముసుగు వేసిన కాటన్ విగ్రహం

ఉప్పలగుప్తం: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అధికారులు గత వారం రోజులుగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు కప్పుతూ జాగ్రత్త తీసుకుంటున్నారు. అయితే కొన్నిచోట్ల రాజకీయాలకు అతీతులైన వారి విగ్రహాలకు సైతం ముసుగులు వేస్తుండడం విమర్శలకు తావిస్తుంది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి సైతం ముసుగు వేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గోదావరి జిల్లాల ప్రజలు అపర భగీరథుడిగా పిలుచుకునే కాటన్‌ను కూడా రాజకీయ నేతల జాబితాలో చేర్చేస్తారా, అధికారులకు కనీస నిబంధనలు కూడా తెలియవా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

క్షయమే లక్ష్యం

- అవగాహనతో అరికడదాం
- అందుబాటులో ఉచిత చికిత్స
- 2025 నాటికి నిర్మూలించేలా చర్యలు
- జిల్లాలో 840 మంది బాధితులు
- నేడు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం



పెదపళ్లలో క్షయవ్యాధి నివారణపై వైద్యారోగ్య సిబ్బందికి శిక్షణ ఇస్తున్న అధికారులు

రాయవరం/ఆలమూరు: క్షయ నివారణ కట్టడికి జిల్లా అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమైన బాసిల్లస్ బ్యాక్టీరియాను కనుగొన్నాడు. అప్పటి నుంచి డబ్ల్యూహెచ్ఓ యేటా మార్చి 24న క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని జరుపుతుంది. ఏటా క్షయ బాధితులను గుర్తించడానికి ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వం క్షయ నివారణకు వైద్య సేవలు విస్తరిస్తుండగా.. క్షేత్రస్థాయిలో వ్యాధి, చికిత్స విధానాలపై సిబ్బంది అవగాహన కల్పిస్తూ కొత్త కేసులు రాకుండా చూస్తున్నారు. గతానికి భిన్నంగా ఇప్పుడు ప్రాథమిక దశలోనే క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఉపకరించే ట్రూనాట్ మెషీన్ల సంఖ్య కూడా పెంచారు. గతంలో జిల్లాలో ఏడు ట్రూనాట్ మెషీన్లు ఉండగా, ఇప్పుడు అవి 23 ఉన్నాయి. గతేడాది జనవరి నుంచి డిసెంబరు వరకు ప్రభుత్వ ఆస్పత్రుల పరిధిలో 1,195 మంది క్షయ బాధితులను గుర్తించారు. వీరిలో ఇప్పటికే 355 మంది చికిత్స పూర్తి చేసుకోగా, ఇంకా 840 మంది చికిత్స పొందుతున్నారు.

టీబీ మూడు రకాలు..

మైకో బ్యాక్టీరియం బోవిస్ లేదా మైకో బ్యాక్టీరియం ఆఫ్రికానుమ్ అనే సూక్ష్మ క్రిముల ద్వారా సంభవించే ఈ క్షయవ్యాధి శరీరంలో అత్యంత ప్రాధాన్యమైన ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధి మూడు రకాలు కాగా అందులో ద్రవాల తడితో కూడిన (వెట్ టైప్) మొదటి రకం కాగా, ఉదర కోశ కండరాలను ముద్దలా చేసే పొడిరకపు (డ్రై టైప్) రెండో రకం, శరీరంలో కంతుల మాదిరిగా సంభవించే (ఒమెంటమ్) మూడో రకంగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ వ్యాధి చికిత్సకు గడువు సుమారు ఆరు నెలలు కాగా ఆ సమయంలో సక్రమంగా మందులు వాడక పోతే ఏడాదికి సుమారు 20 మంది వరకూ ఈ వ్యాధి వ్యాప్తించే అవకాశం ఉంది. ప్రత్యక్ష పర్యవేక్షణ (డాట్) చికిత్స ద్వారా కాని నూతనంగా ప్రవేశపెట్టిన ఎఫ్‌డీసీ విధానంలో క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు మందులు వాడాలి.



రోగులకు అందిస్తున్న ఖరీదైన మందులు, పోషక కిట్లు

సరైన చికిత్స తీసుకోకుంటే..

క్షయకు సరైన చికిత్స తీసుకోకుంటే ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్లే అవుతుంది. అలాగే క్షయ వ్యాధిగ్రస్తుడు ఉన్న పరిసరాల వారికి కూడా వ్యాధి విస్తరించినట్లవుతుంది. ఈ వ్యాధి మనిషిని పూర్తిగా బలహీనుడిగా మార్చేస్తుంది. ఒకరి నుంచి మరొకరికి సోకే ఈ వ్యాధి పేరు వింటేనే ఆందోళనకు గురవుతుంటారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి ఇది మరింత సులువుగా సోకుతుంది. ఈ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గితే 40 వేల వరకు వ్యాధి కారక క్రిములు గాల్లో కలుస్తాయి. గాలి ద్వారా అవి ఆరోగ్యవంతుల శరీరంలోకి చేరితే వారిలో రోగ నిరోధక శక్తి తగ్గి క్షయగా మారే ప్రమాదం ఉంది.

పౌష్టికాహారం అవసరం

టీబీ వ్యాధిగ్రస్తులు బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉంది. వైద్యులు సూచించిన మేరకు మందులు వాడాలి. దీని వల్ల బరువు పెరగడం, ఇతర దుష్ప్రభావాలు ఉండవు. కాగా పోషకాహారం తీసుకునేందుకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.500 వంతున ఆరు నెలల పాటు అందించేందుకు డీబీటీ (డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్) పథకాన్ని ప్రవేశ పెట్టింది. అలాగే జిల్లాలోని పలు దాతల ద్వారా గతేడాది నుంచి ఇప్పటి వరకు 2,708 మందికి ఫుడ్ బాస్కెట్ పేరుతో పౌష్టికాహారాన్ని వైద్య ఆరోగ్య శాఖ అందజేసింది.

అలక్ష్యం చేస్తే మహమ్మారే..

క్షయ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు కూడా సహకరించాల్సిన అవసరం ఉంది. క్షయ వ్యాధిని అలక్ష్యం చేస్తే మహమ్మారిలా విస్తరించే ప్రమాదం ఉంది. ఈ వ్యాధిని సమూలంగా నివారించాలంటే ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు కూడా సహకరించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇటీవల ఆధునిక క్షయ చికిత్స విధానాన్ని అమలు చేస్తోంది. క్షయ నివారణకు ఆరు నెలల కాలానికి మల్టీ డ్రగ్ థెరపీని అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 'క్షయ ఓడిపోవాలి-దేశం గెలవాలి-2025' నినాదాన్ని అమలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో క్షయ నివారణకు క్షయ నివారణ యూనిట్లు ఏడు, మైక్రోస్కోపిక్ సెంటర్లు 65, సీబీనాట్ మెషీన్ జిల్లా కేంద్రం అమలాపురంలో ఒకటి, ట్రూనాట్ మెషీన్లు 23 ఉన్నాయి.

కోనసీమ జిల్లాలో 2015 నుంచి నేటి వరకు జిల్లాలో టీబీ కేసుల తీరు ఇలా..

సంవత్సరం	పరీక్షలు	కేసుల గుర్తింపు
2015	11,878	1,810
2016	11,425	1,914
2017	9,573	1,352
2018	12,227	1,352
2019	8,392	1,515
2020	19,894	1,227
2021	22,187	1,566
2022	21,792	1,578
2023	43,668	1,195
2024 జనవరి నుంచి	6,908	112

వ్యాధి గుర్తింపు- లక్షణాలు

- రెండు వారాలకు మించి దగ్గు ఉండటం.
- రాత్రి పూట ఎక్కువగా జ్వరం రావడం.
- ఛాతిలో నొప్పి రావడం, బరువు తగ్గడం.
- ఉమ్మిలో రక్త పడటం.
- రెండు సార్లు కఫం (తెమడ) పరీక్షలు చేయించుకోవడం.
- దగ్గు తగ్గని రోగులు ఫ్లోరోసెంట్ మైక్రోస్కోప్ ద్వారా పరీక్షలు చేయించుకోవడం.
- వ్యాధి తీవ్రత అధికంగా ఉంటే అధునాతనమైన ఎల్‌పీఏ పరికరంతో పరీక్షలు చేయించుకోవడం.

తీసుకోవలసిన జాగ్రత్తలు

- పుట్టిన బిడ్డకు వెంటనే బీసీజీ టీకా అందించాలి.
- దగ్గు వచ్చినప్పుడు నోటికి అడ్డుగా ఏదైనా పెట్టుకోవాలి.
- వ్యాధి సంక్రమించిన వ్యక్తి నిర్దేశించిన సమయం వరకూ మందులు వాడాలి.
- వ్యాధి సోకిన వ్యక్తి కుటుంబ సభ్యులందరికీ పరీక్షలు నిర్వహించాలి.

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం



క్షయవ్యాధితో బాధపడుతున్న రోగులను గుర్తించి సత్వరమే మెరుగైన చికిత్స అందిస్తున్నాం. ప్రభుత్వం సమకూర్చిన విలువైన మందులను అందించి క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నాం. అలాగే పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నాం.

– పి.భవానీశంకర్, వైద్యాధికారి, పెదపళ్ల పీహెచ్‌సీ

విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం



జిల్లాలోని ప్రతి పీహెచ్‌సీ పరిధిలో యాక్టివ్ కేస్ ఫైండింగ్ శిబిరాలు నిర్వహిస్తున్నాం. రెండు వారాల పాటు జ్వరం, దగ్గు, రాత్రి వేళల్లో చెమట ఉన్న వారికి కళ్లి పరీక్షలు చేస్తున్నాం. ఈ పరీక్షల్లో పాజిటివ్ వస్తే ఆ తర్వాత ట్రూనాట్ పరీక్ష చేసి దాంట్లో కూడా పాజిటివ్ వస్తే అటువంటి వారికి ఆరు నెలల పాటు మందులు వాడిస్తున్నాం. దగ్గు, జ్వరం రెండు వారాల పాటు క్రమం తప్పకుండా రావడం, బరువు తగ్గుతున్నట్లు అనిపిస్తే కళ్లి పరీక్ష చేసుకోవాలి. అన్ని పీహెచ్‌సీల్లో కళ్లి పరీక్షలు చేయడానికి ఏర్పాట్లు చేశాం.

– డాక్టర్ భారతలక్ష్మి, జిల్లా క్షయ నివారణ అధికారి, అమలాపురం

మార్మోగిన గోవింద నామస్మరణ



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వర స్వామి

ఆత్రేయపురం: వాడపల్లి శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. త్రయోదశి కూడా కావడంతో ఆలయమంతా గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా స్వామివారు పూర్ణాలంకారంలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి దర్శన అనంతరం, క్షేత్ర పాలకుడు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామిని సైతం దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులు, ఏడు వారాల నోము అచరిస్తున్న భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాగణం కిక్కిరిసింది. ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈఓ భూపతిరాజు కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు. ఈఓ మాట్లాడుతూ స్వామి వారికి ప్రత్యేక దర్శనం, అన్న ప్రసాద విరాళం, సేవలు, లడ్డూ విక్రయం, విరాళాలు, ఆన్‌లైన్ ద్వారా సుమారు రూ.50,05,229 ఆదాయం సమకూరిందన్నారు. ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను నియంత్రించి శాంతి భద్రతలను అదుపు చేశారు.

బాలాజీకి ఆదాయం రూ.3.22 లక్షలు

మామిడికుదురు: అప్పనపల్లి బాల బాలాజీ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. స్వామి వారి సన్నిధిలో ప్రతి నిత్యం నిర్వహించే లక్ష్మీనారాయణ హోమంలో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి ఉచిత అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్వామికి వివిధ సేవల ద్వారా రూ.3.22 లక్షలు, టిక్కెట్లు, లడ్డూ ప్రసాదం విక్రయం ద్వారా రూ.1.74 లక్షలు, నిత్యాన్నదానం ట్రస్టుకు భక్తులు రూ.1,48,812 విరాళాలు సమర్పించారు. 3,095 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. 2,571 మంది అన్న ప్రసాదం స్వీకరించారు.

ఘనంగా శని త్రయోదశి పూజలు

కొత్తపేట: శని త్రయోదశి పర్వదినాన మండలం మందపల్లి ఉమా మందేశ్వర (శనైశ్చర) క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారికి విరివిగా అభిషేకాలు చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచే వచ్చిన భక్తజనంతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు సౌకర్యార్థం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈఓ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం, ఆలయం వెలుపల, వెనుక పూజల ప్రాంగణం అంతా 5 చోట్ల అభిషేక పూజలకు ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులు క్యూలైన్లలో బారులుతీరి తైలాభిషేకం చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. పీహెచ్‌సీ సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. అమలాపురం-రావులపాలెం రహదారి పక్కనే పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం దేవస్థానం ఉచితంగా ఆటో సౌకర్యం కల్పించింది. ఎస్సై ఎం.అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. స్వామివారిని సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకున్నట్టు ఈఓ విజయలక్ష్మి తెలిపారు. తైలాభిషేకం టిక్కెట్లు రూపంలో రూ.12,44,698, మనియార్డర్లు ద్వారా రూ.500, అన్నప్రసాదం విరాళాల రూపంలో రూ. 33,955 మొత్తం రూ.12,79,153 ఆదాయం వచ్చినట్టు ఆమె తెలిపారు. అలాగే విశాఖపట్టణానికి చెందిన వాడపల్లి శేషేంద్రభానుప్రకాష్ 2 వేల మజ్జిగ ప్యాకెట్లు, 50 కేజీల దధ్యోజనాన్ని పంపిణీ చేశారు.



శనైశ్చర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

క్లుప్తంగా

బిడ్డతో తల్లి ఆత్మహత్యాయత్నం



రాణిని భర్త సంతోష్‌కు అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

తుని: భర్తతో తరచూ తగాదాలతో విరక్తి చెందిన భార్య కుమారుడితో కలిసి ఆత్మహత్యకు పాల్పడుతున్న సమయంలో విధి నిర్వహణలో ఉన్న రైల్వే పోలీసులు వారి ప్రాణాలను కాపాడారు. శనివారం జరిగిన సంఘటనకు సంబంధించి జీఆర్పీ ఎస్సై ఎస్‌కే అబ్దుల్ మారూఫ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తుని పట్టణం రామకృష్ణాకాలనీకి చెందిన దాసరి రాణి, తన నాలుగేళ్ల కుమారుడిని తీసుకుని రైల్వేస్టేషన్‌కు వచ్చింది. కొద్దిసేపు ప్లాట్‌ఫాంపై ఉండి రైలు వస్తున్న సమయంలో కుమారుడితో సహా పట్టాలపై నిలిబడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అదే సమయంలో జీఆర్పీ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మోహనరావు వారిని కాపాడి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. అనంతరం భర్త దాసరి సంతోష్, రాణి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించినట్టు ఎస్సై తెలిపారు.

జగన్‌ను సీఎం చేయడమే లక్ష్యం

- కుటుంబ సభ్యుడిగా ఆయన విజయానికి కృషి చేయాలి
- మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ
- భారీగా తరలివస్తున్న పిఠాపురం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు



కిర్లంపూడిలోని ముద్రగడ నివాసంలో సమావేశమైన ఉప్పాడ కొత్తపల్లి మండల నాయకులు

కిర్లంపూడి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేయడమే ప్రధాన లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత, వైఎస్సార్ సీపీ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం నుంచి వడిశెట్టి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, పలువురు నాయకులు సుమారు 100 మంది శనివారం కిర్లంపూడిలోని ముద్రగడ స్వగృహానికి వచ్చి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని రాజకీయ పరిస్థితులను ముద్రగడకు వివరించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తీసుకోవలసిన చర్యలపై వారికి ముద్రగడ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమలో ఒకరిపై ఒకరికి భేదాభిప్రాయాలు తలెత్తకుండా కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. సీఎం జగన్‌ను మన కుటుంబంలో వ్యక్తిగా భావించి ఆయన విజయానికి శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లాంటి నాయకుడు అధికారంలోకి వస్తేనే నిరుపేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, సర్పంచ్‌లు గౌరీ రాజేశ్వరి, రిబ్కా, కాజులూరి అమ్మాజీ, చిన్నా, పాలిని దొరబాబు, ఎంపీటీసీ చింతపల్లి లక్ష్మి, వడ్డి నాగమణి, మాతా విజయకుమారి, రైతు సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, మేడె సూర్యప్రకాశ్‌రెడ్డి, సుధారాణి, లోవలక్ష్మి, కూనిశెట్టి నీలారెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే పిఠాపురం కౌన్సిలర్ తలిశెట్టి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు పశ్చిమల జ్యోతి, కొత్తపల్లి బుజ్జి, సోమరౌతు లలిత, మటం లోవరాజు తదితరులు ముద్రగడను మర్యాదపూర్వకంగా కలిశారు.

వార్డెన్‌పై డీబీసీడబ్ల్యూఓ విచారణ



రికార్డులు పరిశీలిస్తున్న సాంబమూర్తి

కాట్రేనికోన: కాట్రేనికోన బాలుర బీసీ సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థిపై వార్డెన్ రమణ దాడి చేయడంతో పాటు విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషించాడనే ఫిర్యాదుపై జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై సాంబమూర్తి శనివారం విచారణ జరిపారు. వసతి గృహంలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి వీర రాఘవను వార్డెన్ కాలితో తన్నడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించడంతో స్థానిక సర్పంచికి గంటి వెంకట సుధాకర్ రోదిస్తూ ఫిర్యాదు చేశాడు. ప్రచార మాధ్యమాలలో వచ్చిన ఈ విషయమై జిల్లా అధికారి స్పందిస్తూ బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మరుగుదొడ్లను శుభ్రం చేయించారు. మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని సాంబమూర్తి పేర్కొన్నారు.

తలుపులు పగులగొట్టి చోరీ

- రూ.2 లక్షల నగదు..
- రూ.4.32 లక్షల విలువైన 72 గ్రాముల బంగారం అపహరణ



చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న ఎస్సై అశోక్

కొత్తపేట: స్థానికంగా ఒక ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని గుర్తు తెలియని దుండగులు ఆ ఇంటి తలుపులు పగులకొట్టి బంగారం వస్తువులు, నగదు చోరీ చేశారు. స్థానిక న్యూ బ్యాంక్ కాలనీలో బొరుసువారి సావరం విజయకనకదుర్గాదేవి ఆలయ పునఃనిర్మాణకర్త బొరుసు వెంకట ఉదయభాస్కర్‌కు చెందిన ఇంట్లో ఈ చోరీ జరిగింది. పోలీసులు, స్థానికులు, ఇంటి యజమాని, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి లేదా శుక్రవారం రాత్రి ఈ చోరీ జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఉదయభాస్కర్ కుటుంబం హైదరాబాద్‌లో ఉండగా ఆయన తల్లి పూర్ణచంద్ర కళావతి ఈ ఇంట్లో ఉంటారు. ఆమెకు తోడుగా పనివాళ్లు ఉంటారు. అయితే సుమారు రెండు నెలల క్రితం ఆమెకు అనారోగ్యం రీత్యా హైదరాబాద్‌లో కుమారుని వద్ద ఉంటున్నారు. ఇంటి వద్ద రాత్రి ఒక పని మనిషి కాపలాగా పడుకుంటాడు. వారం రోజుల క్రితం అతను తన ఇంటికి శ్రీకాకుళం వెళ్లాడు. ప్రతీ రోజు ఉదయం పని మనిషి వచ్చి ఇంటి బయట శుభ్రం చేసి, మొక్కలకు నీళ్లు పోసి వెళ్తుంది. ఆమె కూడా తన బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లడంతో శుక్రవారం పనికి రాలేదు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో వచ్చి చూడగా కింద వీధి తలుపు, వెనుక తలుపు తీసి ఉన్నాయి. పై అంతస్తుకు వెళ్లి చూడగా ఆ తలుపు కూడా తీసి ఉంది. కానీ ఎవరూ లేరు. దానితో ఆమెకు కంగారు వచ్చి ఇంటి పక్కన, ఎదురుగా ఉన్న వారితో పాటు ఉదయభాస్కర్ సహాయకులు, గుమాస్తాలకు విషయం తెలిపింది. వారు వచ్చి చూడగా తలుపులు బలవంతంగా పగలకొట్టి చోరీకి పాల్పడినట్టు గుర్తించి హైదరాబాద్‌లో ఉన్న తమ యజమానికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్థానిక ఎస్సై ఎం.అశోక్ సిబ్బందితో వచ్చి పరిశీలించారు. కింది, పై అంతస్తుల్లో మొత్తం బీరువాలు తీసి వాటిలో వస్తువులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. స్థానికులను విచారించగా బుధవారం రాత్రి, గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినట్టు తెలిపారు. రెండు రోజులు రెక్కీ జరిపి ఈ చోరీకి పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కాకినాడ నుంచి క్లూస్ టీమ్‌ను, క్రైమ్ బ్రాంచ్ పోలీసులను రప్పించి ఆధారాలు సేకరించారు. 12 గ్రాముల చొప్పున 6 గాజులు (72 గ్రాము లు బంగారం), రూ.2 లక్షలు నగదుతో పాటు విలువైన వస్తువులు దొంగిలించుకుపోయినట్టు యజమాని గుమాస్తా గనిశెట్టి బాలాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అశోక్ తెలిపారు.

31 వరకు ఒకటో తరగతిలో అడ్మిషన్లకు గడువు పెంపు

రాయవరం: విద్యా హక్కు చట్టం–2009 సెక్షన్ 12(1)సి ప్రకారం 2024–25 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ఈ నెల 31 వరకు అడ్మిషన్లకు గడువు పెంచినట్టు డీఈఓ ఎం.కమలకుమారి తెలిపారు. ఈ నెల 25తో గడువు ముగియనుందని, అధిక సంఖ్యలో విద్యార్థులకు అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర సమగ్ర శిక్షా పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు గడువును పెంచినట్టు ఆమె తెలిపారు. విద్యార్థుల నివాసానికి సమీపంలోని ఐబీ (సీబీఎస్‌ఈ/ఐసీఎస్‌ఈ/స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25శాతం కోటా కింద ప్రవేశం పొందవచ్చునని ఆమె తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై, తేది.9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిష్టర్డు ఆఫీసు కలిగి, నాన్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నాము మరియు బ్రాంచ్ ఆఫీస్ అమలాపురం.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 20.03.2024 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేది
1) వేగిరౌతు రాజా రామ్ మోహన్ రాయ్, తండ్రి. నారాయణ రావు, శ్రీ సిరి వెన్నెల రిఫ్రిజిరేషన్స్ & హోమ్ నీడ్స్, బిజినెస్, డి.నెం.10-2-62, నల్లా వారి వీధి, అమలాపురం-533201, తూర్పు గోదావరి జిల్లా. 2) వేగిరౌతు బాలా మణి, భర్త. రాజా రామ్ మోహన్ రాయ్, హౌస్ వైఫ్, డి.నెం.10-2-62, నల్లా వారి వీధి, అమలాపురం-533201, తూర్పు గోదావరి జిల్లా. 3) కూచిపూడి రవి కుమార్, తండ్రి. రామారావు, రేస్ హోమ్ నీడ్స్ ప్రొప్రయిటర్, డి.నెం.4-65, పంచాయితీ వీధి, బొమ్మూరు-533124, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : AMLPMTF2111280006 కు రూ.55,42,325/- (అక్షరాల యాభై ఐదు లక్షల నలభై రెండు వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది.17.06.2023	20.03.2024

దస్తావేజు నెం.8529/2021 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ అమలాపురం వారి ప్రకారం వేగిరౌతు రాజా రామ్ మోహన్ రాయ్, తండ్రి. నారాయణ రావు గారు తనఖా ఉంచిన ఆస్తి.

తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం సబ్-జిల్లా, అమలాపురం మండలం, పేరూరు గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్.నెం.282/1ఎ ప్రకారం మొత్తం విస్తీర్ణం ఎకరా 0.90 సెంట్లులోని ఉత్తరం వైపున విస్తీర్ణం ఎకరా 0.80 సెంట్లు నందు అభివృద్ధి చేయబడిన ఇంటి ప్లాట్లులోని ఉత్తరం స్థలం తూర్పు భాగమున విస్తీర్ణం ఎకరా 0.09 సెంట్లులోని సమీప డి.నెం.7-1 దగ్గర 447.6 చ॥గ॥లు లేదా 374.11 చ॥మీ॥లు విస్తీర్ణంతో గల ఖాళీ స్థలం. కొలతలు మరియు హద్దులు : తూర్పు : 26 అ॥ల వెడల్పు రోడ్డు - 85.0 అ॥లు, దక్షిణం : కాసిన రమేష్ బాబు గారి స్థలం - 43.9 అ॥లు, పడమర : వి. సత్యవాణి గారికి అమ్మిన స్థలం - 95.0 అ॥లు, ఉత్తరం : పంచాయితీ మెయిన్ రోడ్డు - 45.9 అ॥లు.

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

తేది : 20.03.2024, స్థలం : రాజమండ్రి | సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై, తేది.9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిష్టర్డు ఆఫీసు కలిగి, నాన్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నాము మరియు బ్రాంచ్ ఆఫీస్ అమలాపురం.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 20.03.2024 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేది
1) వేగిరౌతు బాలా మణి, భర్త. రాజా రామ్ మోహన్ రాయ్, శ్రీ సిరి వెన్నెల రిఫ్రిజిరేషన్స్ & హోమ్ నీడ్స్, బిజినెస్, డి.నెం.10-2-62, నల్లా వారి వీధి, అమలాపురం-533201, తూర్పు గోదావరి జిల్లా. 2) వేగిరౌతు రాజా రామ్ మోహన్ రాయ్, తండ్రి. నారాయణ రావు, శ్రీ సిరి వెన్నెల రిఫ్రిజిరేషన్స్ & హోమ్ నీడ్స్ & కోకోనట్ బిజినెస్, డి.నెం.10-2-62, నల్లా వారి వీధి, అమలాపురం-533201, తూర్పు గోదావరి జిల్లా. 3) కూచిపూడి రవి కుమార్, తండ్రి. రామారావు, ఫర్నీచర్ షో రూమ్ బిజినెస్, డి.నెం.4-65, పంచాయితీ వీధి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బొమ్మూరు-533124, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : AMLPMTF2209280002 కు రూ.63,87,313/- (అక్షరాల అరవై మూడు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది.30.11.2023	20.03.2024

దస్తావేజు నెం.3727/2022 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ రాజోలు వారి ప్రకారం వేగిరౌతు బాలా మణి, భర్త. రాజా రామ్ మోహన్ రాయ్ గారు తనఖా ఉంచిన ఆస్తి

పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు సబ్-రిజిష్ట్రీ, రాజోలు మండలం, సొంపల్లి గ్రామ పంచాయితీ, సొంపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.85/2ఎ లోని దగ్గరలో గల సమీప డి.నెం.11-161 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 0.85 సెంట్లు ఆర్.ఎస్.నెం.85/2/ఎ1 గా విభజించబడిన విస్తీర్ణం ఎకరా 0.20 ½ సెంట్లు అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు. హద్దులు : తూర్పు : ఇరిగేషన్ కెనాల్, దక్షిణం : నెక్కంటి భాస్కర రావు గారి భూమి, పడమర : 12 అ॥ల వెడల్పు దారి, ఉత్తరం : ఆర్ & బి రోడ్డు.

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

తేది : 20.03.2024, స్థలం : రాజమండ్రి | సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS
■ B.A.5,500, B.Com6k, B.Sc-10k, P.G.Arts-8k. yearly in Distance at PLNM Degree college ✆ 91774 08565/ 9642656449.M.B.A-16k,MCA-20k. Sem.Admns Last Date: 25/3/24. Penalty Fee: 26th-30th March. [G-801057]

SINGLE SITTING
■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2450]

Real Estate

TO-LET
■ రాజమండ్రి మొరంపూడి జంక్షన్ హైవేని ఆనుకొని వున్న శ్రీ సుబ్బరాజా కాంప్లెక్స్‌లో సుమారు 3300sft కమర్షియల్ షాపు E/F కమర్షియల్/బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9440041355, 9963333382 [C-718442]

COMMERCIAL BUILDING FOR SALE
■ Tummidi Brothers, Kotagummam Rajahmundry commercial building 20% Tummidi Ramkumar share is sale. contact : 88366 66667 [V-823764]

PLOT FOR SALE
■ పెద్దాపురం గుర్రాల సెంటర్, జగ్గంపేట రోడ్‌లో 90x100 స్థలము అమ్మకము. కత్తిపూడి హైవేకి 8 ఎకరాలు భూమి అమ్మకం మరియు కాకినాడ, తూరంగి సూర్యనగర్‌లో W/F బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ : 95500 58067 [R-264]

■ RJY-AVA రోడ్ చివర పోలీస్ క్వార్టర్స్ వెనుక రూపానగర్ 30 అ॥ రోడ్డు W/F, 150 చ॥ గ॥, LRS కట్టిన ఇళ్ళ మధ్యలో తక్షణం ఇంటి నిర్మాణమునకు క్లియర్ సేల్ డీడ్ చ॥ గ॥ రూ.23వేలు. 86396 71046 [R-414]

FLAT FOR SALE
■ Ready to Occupy East & West facing 3 Bed Room Flats. Near Venkateswara Swamy Temple, Gandhinagar, Kakinada. ✆ : 95811 55766, 79956 14922 [R-15715]

SITE FOR SALE
■ రాజమండ్రి, పాతబొమ్మూరు రోడ్డు దగ్గర (పాత రేషన్ షాపు దగ్గర) 440 చ॥ గ॥ E/F గల స్థలం అమ్మబడును. (నో బ్రోకర్స్). సంప్ర॥ 94415 56940 [R-1184336]

■ మోరంపూడి-నామవరం(రాజమండ్రి) మెయిన్‌రోడ్‌ని ఆనుకుని 2300 చ॥గ॥ రెసిడెన్షియల్ / వాణిజ్య భవన నిర్మాణాలకు అనువైన స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 93464 50602, 91107 42666 [V-2445]

■ RJY లాలాచెరువు సెంటర్‌లో హైవేకి సెకండ్ బిట్ 1250 గజాలు తూర్పు ఫేసింగ్ సైట్ మరియు హౌసింగ్ బోర్డు కాలనీలో LIG-2 111 గజాలు నార్త్ ఫేసింగ్ సైట్ అమ్మకం కలదు. 98660 21898, 95818 88868 [R-4692]

BUILDING FOR SALE
■ రాజమండ్రి మఠం వీధి, కంబాలపార్క్ దగ్గరగా 2 పోర్షన్‌లు కల పెంకుటిల్లు (90 గజాలు) అమ్మకంనకు కలదు. రూ.45 లక్షలు. సంప్ర॥ 94922 29279 [R-1151567]

■ మాధవపట్నం సాయిబాబా గుడి దగ్గర S/E కార్నర్‌లో 130 గజాలు బిల్డింగ్ గృహ ప్రవేశంకు సిద్ధంగా ఉంది. & జగన్నాథ ఆశ్రమం దగ్గర North/F 140 గజాలులో 2 బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ జరుగుచున్నవి. ఫోన్ : 73372 75557, 99482 25333 [V-2420]

Services

■ లీగల్ & డిటెక్టివ్ (ప్రై): సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, ప్రాపర్టీ, డివోర్స్, హై కోర్ట్, సుప్రీమ్ కోర్ట్ పెండింగ్ కేసులు Fast సెటిల్‌మెంట్ మరియు వెరిఫికేషన్ కొరకు అడ్వకేట్ AS రెడ్డి: 9676094111. [H-804912]

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6612]

BUSINESS OFFER



■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. సంప్రదించండి: 7015882322. [H-801690]

ASTROLOGY
■ ఓం శక్తి జ్యోతిష్యాలయం: వ్యవసాయం, వ్యాపారం, ఉద్యోగం, చదువు, ప్రేమ, పెళ్లి, సంతానం, విదేశీయానం, రాజకీయం, ధనం ఇంకా ఎటువంటి సమస్యలకైనా 9 రోజులలో శాశ్వత పరిష్కారం. వశీకరణ స్పెషలిస్ట్ గురూజీ: దుర్గాప్రసాద్ రాజు – 98499 57621 [W-1264912]

TOURS & TRAVELS
■ అయోధ్య, కాశీ, నైమిశారణ్యం రైలుయాత్ర. 5.8.24 తేది. 6రోజులు. 10999/-. రామేశ్వరం. నవగ్రహ ఆలయాలు 8.4.24 తేది. 6రోజులు. 9999/-. కె.వాసు. నెల్లూరు. 94913 40504. [NA-23209]



MARRIAGE BUREAU
■ కాపు మరియు అన్ని కులముల వారికి ఫస్ట్ & సెకండ్ సంబంధములు చూడబడును. కాకినాడ, సర్పవరం జంక్షన్ దగ్గరలో ఫుల్ టైం వర్క్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ 99493 88348 [R-1151719]

Wanted

■ ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగావకాశాలు చూపించబడును. Ph: 9063782378/ 7997997365 [HA-1046]

■ Radiant (E.M) School. Tallapudi (E.G.Dt.,) Wanted Trained & Qualified Teachers for English Dance, Music, Yoga. ✆ : 90143 77165 [R-1171411]

■ అమ్మ హోమ్‌కేర్ సర్వీసెస్: శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు, పేషెంట్లకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. సంప్ర : 9989450559, 6300980066 [G-786196]

■ Req. ITI Fitters/ Dip. Mech/ECE candidates for Electronic Industry, Hardware Park, Hyderabad. Ph:9625064269/ 8341181182. [HA-31816]

■ బీకాం డిగ్రీ అకౌంటెంట్స్, ERP 9 ప్రెషర్, బిస్కెట్‌ఫ్యాక్టరీ, ఆట మిషన్ ఆపరేటర్స్, SPA లో బ్యూటీషన్, ఆఫ్రికా దేశంలో పని చేయుటకు కావలెను. ఫోన్: 9666653527. [H-787741]

■ రాజమండ్రి టి.నగర్‌లో ఉన్న ప్రముఖ మిల్క్ డైరీ కార్ఖానలో పనిచేయుటకు యువకులు కావలెను. వయసు 18-30 సం॥ విద్యా అర్హత అవసరము లేదు. ✆ : 92465 50443 [R-1184334]

■ RJYలోని ఆఫీస్ RE, కుకింగ్ & కేటరింగ్ & మ్యారేజ్ బ్యూరో సంస్థకు మార్కెటింగ్ & వంటమనిషి. 40-50 సం॥లోపు వారు సంప్ర॥ 93900 60136 [R-351]

■ Required- Marketing Person (Experienced/ Fresh) for well established manufacturing company of Agriculture Products at (Andhra Pradesh). ✆ 9145432630. [T-2771]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217 [M-1185001]

■ కాకినాడ సిటీలో ఇంటిపని, వంటపని చేయుటకు 50 సంవత్సరాలలోపు ఇంట్లోనే ఉంటూ బాదరబందిలేని స్త్రీ అభ్యర్థిని కావలెను. సంప్రదించండి. ✆ : 0884-2362015, 93908 07320 [R-2106]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ. 18k. ఫోన్: 9640258899 / 9640468899 [HA-1389]

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు /నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ఫోన్: 8019117633 / 6302532832. [HA-1401]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40000, ఫ్రీ రూమ్ + భోజనం. HYD. ఫోన్: 7993583999. [HA-1390]

■ EX-మిలట్రీ అభ్యర్థులు DAY TIME సెక్యూరిటీ గార్డ్‌గా కావలెను. సంప్ర॥ శ్రీదేవి హోండా, ఆథరైజ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888 [R-194]

■ BAJAJ FINANCE కంపెనీ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Salary : 12,000, Incentives : 3000. Location : Samalkot, Pitapuram. Ph : 97053 35147, 96733 27127 [R-1151348]

■ ప్రముఖ విద్యాసంస్థకు స్కూల్ నడుపుటకు రెండు ఎకరాల స్థలం మరియు 30 వేల చదరపు అడుగుల బిల్డింగ్ లీజుకు కావలెను. కాకినాడ, మండపేట సిటీలో గాని, దాని చుట్టుప్రక్కల 5 కి.మీ. లోపు గానీ స్థలం ఉండవలెను. ఫోన్ నెం.8688553555 [HA-09930]

■ Required Collection Team Leaders & Collection supervisors for District + min. 2 Yrs Collection exp. for Team Leader, Min 3 yrs Collection Exp. for Supervisors. Fixed Sal + Incentives. DRA Compulsary ✆ 76710 19690 [B-747]

■ అమలాపురం శ్రీదేవి అమ్మవారి కళ్యాణ మండపం నందు గుమస్తాగా చేయుటకు స్పష్టంగా తెలుగులో అందంగా రాయగల అభ్యర్థి కావలెను. సంప్ర॥ 91827 59991 [R-1151681]

■ ప్రముఖ డెంటల్ హాస్పిటల్ రాజమండ్రి బ్రాంచ్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర. ✆ 76749 60600 [B-656]

■ Lumirise Pvt. Ltd., నందు పనిచేయుటకు మేనేజర్ మరియు సూపర్‌వైజర్‌లు కావలెను. సంబంధిత డిపార్ట్‌మెంట్స్ (పర్చేస్, హెచ్ఆర్, స్టోర్స్, ఫ్యాక్టరీ). సంప్ర॥ 8888886661, 7075762624. Ajaychinnam@lumirise.in, hr@lumirise.in [R-1151566]

■ హెల్పర్లు, వాటర్‌వాష్ బాయ్స్ కావలెను. జీతం : రూ.15,000/- నుండి రూ.18,000/- వరకు. సంప్ర॥ శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్ కాకినాడ. సెల్ : 94909 98888 [R-191]

■ మదర్ థెరిసా హోం కేర్ సర్వీసెస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవ చేయుటకు 20-40 సం॥ వయసు గల స్త్రీ/పు. కావలెను. జీ: 15000/-18000/- మరియు 2 వీలర్ డ్రైవర్స్ కావలెను. ఫోన్: 9553681000, 9553684000. [H-801497]

■ టూ వీలర్ సేల్స్ & టెక్నికల్ నాలెడ్జ్ కలిగిన ఇన్‌ఛార్జ్ కావలెను. జీతం : రూ.15,000/- నుండి రూ.20,000/- వరకు. సంప్ర॥ శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888 [R-190]

Goods

MACHINERY SALE
■ Cashew Processing Plant Machinery For Sale, Installed in 2016. Plant has been operated only for one year. The machinery is sparsely used and is sold in as is condition. Serious buyers Contact Mob. Nos: 9959985145, 8790622611 [HA-96938]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.